17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,6 మే 2024


### తాడేపల్లిగూడెం అభివృద్ధికి

# మరింత కృషి : మంత్రి కొట్టు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మరో ఐదేళ్లలో తాడేపల్లిగూడెంను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దనున్నట్లు డిప్యూటీ సీఎం, వైఎస్ఆర్సిపి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. స్థానిక కొండయ్య చెరువు వద్ద ఉంగరాల వారి వీధిలో తాడేపల్లిగూడెం పట్టణ రజక సేవా సంఘం భవనంలో ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికై 2019 నుంచి 2024 వరకు అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్డీవో కార్యాలయం, డిఎస్పి కార్యాలయం, అదనపు జిల్లా కోర్టు వంటివి సాధించి తీసుకొచ్చాను అన్నారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తయ్యే దిశగా చర్యలు చేపట్టామన్నారు.నాలుగు లైన్ల రహదారులు నిర్మించామన్నారు. రాబోవు ఐదేళ్లలో చేపట్టేందుకు 1100 కోట్ల రూపాయలు విలువైన పనులను మంజూరు చేయించి సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్నారన్నారు. మే 13న జరిగే పోలింగ్ లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించాలని మంత్రి కొట్టు విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మారిశెట్టి సుబ్బారావు, ముప్పిడి వెంకటరామిరెడ్డి (పెద్దబ్బు), ఎస్ ఎస్ ప్రసాద్, పట్టణ రజక సేవా సంఘం అధ్యక్షులు శీరందాసు అప్పారావు, సెక్రటరీ సీలం వెంకటేశ్వర రావు, వైస్ ప్రెసిడెంట్ టేకి ధర్మారావు, జాయింట్ సెక్రెటరీ దువాపు విగ్నేశ్వర రావు, కోశాధికారి మాగపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 11,874 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఆదివారం సాయంత్రంకు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల్లో జిల్లా వ్యాప్తంగా 7 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 11,874 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 1,402 మంది,కైకలూరు నియోజక వర్గంలో 1,305 మంది,నూజివీడు నియోజక వర్గంలో 1,452 మంది,చింతలపూడి నియోజక వర్గంలో 1,662మంది, పోలవరంనియోజకవర్గంలో2,308,ఏలూరు నియోజక వర్గంలో1,827 మంది, దెందులూరు నియోజకవర్గంలో 1,918 మంది పోస్టల్ బ్యాలెట్‌ను ఆయానియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో వినియోగించుకున్నారు.

## వైసిపి అభ్యర్థులు రాజ్యలక్ష్మి, సునీల్ యాదవ్‌ని గెలిపించాలి



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** టి.నర్సాపురం మండలం రాజు పోతేపల్లి గ్రామ పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎస్సీ పేటలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తెల్లం రాజ్యలక్ష్మిని ఎంపీ అభ్యర్థి సునీల్ యాదవ్‌ని అఖండ మెజారిటీతో గెలిపించాలని వైసిపి నాయకులు కోరారు. 2 ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని ప్రచారం చేస్తున్న జడ్పిటిసి సామంత పూడి సూరిబాబు ,సర్పంచ్ వంతు రమాదేవి,అంజిబాబు ,జిల్లా యూత్ సెక్రెటరీ కొల్లి పురుషోత్తం చౌదరి,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత తీర్పు పైనే రాష్ట్ర భవిష్యత్

- శవ రాజకీయంతో ఓట్లు సాధించేందుకు జగన్ ప్రయత్నం

- బడేటి చంటి,పుట్టా మహేష్‌ని గెలిపించండి - గోదారోళ్లంటే అంటే అందరికీ ఇష్టమే





**ఏలూరు,సూర్య బ్యూరో :** రాష్ట్ర భవిష్యత్తు యువత తీర్పుపైనే ఆధారపడి ఉందని, కూటమి అభ్యర్థులను గెలిపిస్తే, అభివృద్ధికి బాటలు వేస్తామని, అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం డీఎస్సీ ప్రకటన పైనే ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. 2019లో ఒక్క అవకాశం మాయలో పడి మోసపోయారని, దీని వలన యువత భవిష్యత్తు పూర్తిస్థాయిలో అంధకారంలో చిక్కుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు సమీపంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన యువగళం సభలో ఆయన పాల్గొని, మాట్లాడారు. ఈ సందర్భంగా నిత్యం ప్రజల కష్టసుఖాల గురించి ఆలోచిస్తూ, వారికి అండగా నిలవాలని పరితపించే ఏలూరు అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటిని గెలిపించాలని, విద్యావంతుడు, పారిశ్రామిక వేత్త పుట్టా మహేష్ యాదవ్‌ను ఏలూరు ఎంపీగా గెలిపించాలని పిలుపునిచ్చారు. పెదపాడు మండలం వట్లూరులోని క్రాంతి కళ్యాణ మండపం వద్ద ఆదివారం యువగళం సభ నిర్వహించారు. సభకు పెద్ద ఎత్తున యువతరం తరలివచ్చింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగాలోకేష్‌మాట్లాడుతూ...కష్టాన్నినమ్ముకున్న గోదారోళ్ళంటే ప్రతిఒక్కరికీఇష్టమేనని వ్యాఖ్యానించారు.ఏరంగంలోచూసినా గోదారోళ్ళు ప్రథమ స్థానంలో ఉంటారని అన్నారు. జగన్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత రెండు డ్రామాలు జరుగుతున్నాయని, వాటిలో ఒకటి శవరాజకీయాలైతే, మరొకటి సింపథీ అని లోకేష్ విమర్శించారు. 2014లో తండ్రి శవాన్ని అడ్డంపెట్టుకుని, 2019లో బాబాయ్ శవాన్ని అడ్డంపెట్టుకుని, ఇప్పుడు వృద్ధులకు పెన్షన్లు అందజేయకుండా వారి శవాలతో జగన్మోహన్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పై మాట్లాడినందుకు తనపై సీఐడీ కేసు నమోదు చేశారని,ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలే అంటూలోకేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులుగన్ని వీరాంజనేయులు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షురాలు తోట సీతామాలక్ష్మి,దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి మరడాని రంగారావు, మాజీ ఎమ్మెల్సీ పాందువ శ్రీను,ఏలూరు నియోజకవర్గం పరిశీలికులు ఇనగళ్ల రాము,ఎస్ కె మీరా,ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, జనసేన పార్టీ నగర అధ్యక్షులు నాగిరెడ్డి కాశీ నరేష్,టిడిపి నాయకులు ఎం ఆర్ డి బలరాం, కొట్టు మనోజ్ పాల్గొన్నారు.



## ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లతో సంసిద్ధత

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్‌న్యూస్:** స్థానిక కలెక్టరేట్ మీడియా సెంటర్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల సంయుక్తంగా ఆదివారం పత్రిక విలేకరులసమావేశాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణ నిర్వహించేందుకు అన్నివిధాల సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా మొట్టమొదటిగా హెూమ్ ఓటింగ్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. మే 3,4తేదీల్లో నిర్వహించిన హెూమ్ ఓటింగ్‌ను 80శాతం పూర్తి చేయడం జరిగిందని,నేటితో నూరు శాతం పూర్తి అవుతుందన్నారు. 6,7 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించడం జరుగుతుందని, మే 6 7 తేదీల్లో ఓటును వినియోగించుకోవడం సాధ్యంకానివారికొరకు,మే 8,9,10,11 తేదీల్లో పోస్టల్‌బ్యాలెట్‌నుసంబంధితనియోజకవర్గంఆర్వో కార్యాలయంలో వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల విషయంలో కఠినమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడేది లేదని హెచ్చరించారు. ఇప్పటివరకు 14 ఎఫ్ఐఆర్ లను నేరుగా నమోదు చేయడం జరిగిందని తెలిపారు.
రూ.2.10 కోట్ల నగదు,మద్యం సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. నగదు పై ఎక్కువ దృష్టి సారించినట్లు ఈ సందర్భంగా తెలిపారు.జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ జీరో శాతం హింసాత్మక సంఘటలు నమోదుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కు తిరస్కరించొద్దు

- జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు సీఈఓ మీనా ఆదేశం
- 7,8 తేదీలలో కూడా పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం
- ఆర్వోలకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు




**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని,స్పాట్ లోనే ఫార్మ్ 12 ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాజిల్లా ఎన్నికలఅధికారులకు,ఆర్వోలకుఆదేశాలు జారీచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం-12ను సకాలంలో సమర్పించలేక పోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేకపోతున్నారనే విషయం తమదృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు.ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి,ఓటరు ఓటు హక్కును తిరస్కరించరాదని పునరుద్ఘాటించారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1మే2024లోపు ఫారమ్-12ను సమర్పించలేకపోతే, ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫార్మ్ 12 సమర్పించేందుకు,సంబంధిత రిటర్నింగ్అధికారికార్యాలయంలో ఏర్పాటు చేయబడిన ఫెసిలిటేషన్ కేంద్రంలోఓటుహక్కును వినియోగించుకొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు.ఈ నెల 7,8 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు. ఈసిఐ మార్గదర్శకాల అమల్లో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి అధికారులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలుతీసుకోవడంజరుగుతుందని మీనాహెచ్చరించారు.రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల ననుసరించి ఏలూరు జిల్లాలో అర్హత కలిగిన ప్రతీ ఉద్యోగి తన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈనెల 7,8 తేదీలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నియోజకవర్గాలలోని సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేయబడిన ఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయని కలెక్టర్ తెలిపారు.

### కూటమి అధికారంలోకి రాగానే

## బ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా

### : మాజీ మంత్రి పితాని



**పెనుగొండ,మేజర్‌న్యూస్ :**కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఎన్నో సమస్యలతో సతమతమవుతున్న బ్రాహ్మణుల సమస్యను పరిష్కరిస్తామని మాజీ మంత్రి తెదేపా పొలిటికల్ బ్యూరో సభ్యులు పితాని సత్య నారాయణ అన్నారు.ఆదివారం ఆచంట అసెంబ్లీ నియోజ వర్గ, తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల అభిమాన బ్రాహ్మణ ఆత్మీయ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులపై ఎన్నో దాడులు ఆక్రమణలు జరుగుతున్న అడగలేని పరిస్థితి ఉందన్నారు బ్రాహ్మణుల పైనే కాకుండా మిగతా కులాల వారి మీద కూడా ఎటువంటి అన్యాయం జరిగిన అడగలేని దుస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉన్నారని రాష్ట్రపతి ఉన్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం బ్రాహ్మణులు కు వారికి రావలసిన రాయితీలు వారికి రాకుండా అడ్డుపడుతుందని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ను టిడిపి అయంలోచంద్రబాబుమొట్టమొదటిసారిగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా పితాని బ్రాహ్మణ సోదరులు గజములతోసత్కరించారు .కనుక బ్రాహ్మణులందరూ కూటమికి మద్దతు ఇచ్చి రెండు ఓట్లను ఒకటి సైకిల్ కి ఒకటి కమలం గుర్తుకు వేసి కూటమికి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోని శాస్త్రి, దశిక రామ్మోహన్ రావు,తోలేటి రాంబాబు, శిష్ట మణికంఠ,చిలుకూరి బుజ్జి, కాళ్ళకూరి బుజ్జి, కాశీభట్ల నాగేశ్వరి, పి భవాని, నాగలక్ష్మి, పెనుగొండ మండల బ్రాహ్మణులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి చంద్రబాబు జన్మ భూమి కమిటీల పాలన కావాలా?

- వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆళ్లనాని విమర్శలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:**అవినీతి చంద్రబాబు జన్మ భూమి కమిటీల పాలన కావాలో, ఇంటికే సంక్షేమం నేరుగా లబ్ది దారునికి చేర్చిన జగన్ మోహన్ రెడ్డి పాలన కావాలో ప్రతి ఒక్కరు అలోచించి సంక్షేమం ద్వారా పేదల అభివృద్ధి చేసిన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఎమ్.పి. ఎమ్.ఎల్.ఏ. లను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేయాలని ఆళ్ల నాని కోరారు. భావిశెట్టి వారి పేట,2వ డివిజన్ కార్పొరేటర్‌జున్నూరి నరసింహారావు ఆధ్వర్యంలోరాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద బహిరంగ సభ జరిగింది. మహిళలు భారీగా పాల్గొన్న ఈ సభలో ప్రచార రథం పై ఆళ్ల నాని ప్రసంగించారు. ఈ భహిరంగ సభలో నగర మేయర్ షేక్ నూర్జహన్‌పెదబాబు,ఇడాచైర్మన్ బొద్దాని శ్రీనివాస్, ఏ.ఎమ్.సి. చైర్మన్ నెరుసు చిరంజీవి,మాజీ చైర్మన్ మంచెం మైబాబు,ఎ ొడగాని శ్రీనివాసరావు,పల్లి శ్రీను,లావేటి రామాంజనేయులు, షేక్ బడే సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. గొలుసుల పంజా సెంటర్ జైనుల మందిరం వద్ద కమ్యూనిటీ హాలులో కో అప్సన్ సభ్యులు నీతు విజయ కుమార్ జైన్ ఆధ్వర్యంలో జైనుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని ఆహ్వానించి, శాలువాలు, పూల బొకేలతో సత్కరించి, రానున్న ఎన్నికల్లోఆళ్లనానికిసంపూర్ణమద్దతూ ప్రకటించారు.






# ఇండియా కూటమిని ఆశీర్వదించండి

## - బిజెపిని,వైసీపీని సాగనంపండి

### - రోడ్డు షోలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపు

**ఏలూరు,మేజర్ న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు ఆలోచించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు నగరంలో ఇండియా కూటమి తరపున ఏలూరు అసెంబ్లీ నుండి సిపిఐ అభ్యర్థిగా బండి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యలను గెలిపించాలని కోరుతూ ఏలూరు నగరంలో రోడ్డు షో కార్యక్రమం జరిగింది. స్థానిక పవర్ పేట రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమైన రోడ్డు షో ఆర్. ఆర్.పేట, వెంకటేశ్వర స్వామి గుడి సెంటర్, జీవి మాల్ సెంటర్ మీదుగా రైతు బజార్ వరకు రోడ్డు షో కొనసాగింది. తీన్మార్ డప్పులతో ఎర్రజెండా రెపరెపలాడుతూ రోడ్డుషో జరిగింది. నగరంలో పలు సెంటర్లలో జరిగిన సభలకు సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. ఎన్నికల సభలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ మరోసారి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే భారతలో ప్రజాస్వామ్యం ఉండదని అన్నారు. అదే జరిగితే దళిత ,వెనుకబడిన ,గిరిజన ,మైనార్టీల వర్గాలు రిజర్వేషన్లు కోల్పోతారన్నారు. అయితే కేంద్రంలో బిజెపి ముస్లింలు, క్రైస్తవులపై హిందువులను రెచ్చగొడుతూ మత తత్వ రాజకీయాలకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందన్నారు. పోలీసు రాజ్యాంగం నడుస్తుందన్నారు.
ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయించి దివాలా తీయించారన్నారు.రూ. ఈ కార్యక్రమంలో ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, డిసిసి ఏలూరు జిల్లా అధ్యక్షులు నాయకులు రాజనాల రామ్మోహన్రావు, సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు

### డిఎన్ఆర్ పెద్ద కోడలు అనుపమ



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థుల విజయానికి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కలిదిండి మండలం కోరుకొల్లు గ్రామ సచివాలయ పరిధిలో వైసిపి శ్రేణులతో కలిసి గడపగడపకు జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించారు. పేద బలహీన వర్గాలకు వారి బిడ్డల భవిష్యత్తు కోసం నిరంతరం తలపిస్తూ ఎన్నో సంక్షేమ పథకాల అమలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. ఏలూరు పార్లమెంట్ అభ్యర్థిగా కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ కి, కైకలూరు అసెంబ్లీ అభ్యర్థిగా దూలం నాగేశ్వరరావుకి, ఈ ఇరువురు జగనన్న ఆశీస్సులతో పోటీ చేస్తున్నారని, మీ అందరి ఆశీస్సులు వీరిపై ఉంచి, మీ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి విజయం చేకూర్చాలని అనుపమ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపినాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# చిట్టవరంలో దేశంలో చేరికలు

**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :**చిట్టవరం వైసిపి నాయకులు మాజీ ఎంపీటీసీ ఇబ్బా ఆదినారాయణ ఆధ్వర్యంలో నూట యాభై మంది అనుచరులతో టిడిపి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సమక్షంలో ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు.పట్టణంలోని 31 వ వార్డు, మండలంలోని చిట్టవరం, వై ఎస్ పాలెం గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి బొమ్మిడి నాయకర్ , ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ ల విజయానికి మద్దతుగా ఎన్నికల ప్రచారంనిర్వహించారు. జనసేన సీనియర్ నాయకులు హైకోర్టు సీనియర్ న్యాయవాది కలిగినీడీ చిదంబరం, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ భార్య ప్రవీణా, సోదరి అర్చన, హిమబిందు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఈనెల 18వ తేదీ నుండి శ్రీవారి వైశాఖ మాస తిరు కళ్యాణ మహోత్సవాలు

**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి వైశాఖమాస తెలుగు కళ్యాణి మహోత్సవాలు ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఏవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. 18వ తేదీన ఉదయం స్వామివారిని పెండ్లి కుమారునిగాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను చేయడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని సాయంత్రం గజవాహనంపై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 22వ తేదీన రాత్రి 8 గంటలకు స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం, 23వ తేదీన రాత్రి 7:30 గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.



# ప్రశాంత వాతావరణంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్





### - జిల్లా జాయింట్ కలెక్టర్,రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి

**ఏలూరు/పెదపాడు/దెందులూరు,మేజర్ న్యూస్:**ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ద్వారా సంబంధిత ఉద్యోగులు స్వేచ్ఛాయుతంగా, ప్రశాంత వాతావరణంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్,రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి తెలిపారు. ఆదివారం దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి వట్లూరులోని సర్.సిఆర్.ఆర్. మహిళా కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ వినియోగం ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడిందన్నారు. శనివారం,ఆదివారం ఎన్నికల విధుల్లోవున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకుంటున్నారన్నారు. శనివారం ఏర్పాటు చేసిన 3 కౌంటర్ల ద్వారా 823 మంది తమ ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన 8 కౌంటర్లను ఏర్పాటు చేయగా మధ్యాహ్నం వరకు 522 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దెందులూరు నియోజకవర్గంలో 2,321 మంది ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, అత్యవసర శాఖలకు సంబంధించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించబడిందని ఆమె తెలిపారు. వీరిలో దెందులూరు నియోజకవర్గానికి సంబంధించి 1000 మంది, ఏలూరు నియోజకవర్గానికి సంబంధించి 614 మంది, ఇతర నియోజకవర్గాలకు సంబంధించి మిగిలినవారు ఉన్నారన్నారు. ఈవిఎంల కమీషనింగ్ జరుగుతుందని రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు.

# ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ





**చింతలపూడి,మేజర్ న్యూస్:** చింతలపూడి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నదని రిటర్నింగ్ అధికారి,జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె.అద్దయ్య చెప్పారు. చింతలపూడి జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లో నిర్వహణను ఆదివారం ఆర్వో పరిశీలించారు. ఈ సందర్భంగా అద్దయ్య మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఎటువంటి రద్దీ లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయడం, టోకెన్ విధానం, హెల్ప్ డెస్క్‌ల ద్వారా ఉద్యోగులకు వివరాలు తెలియజేసి, వారికి పోస్టల్ బ్యాలెట్ అందించడం,క్యూ లైన్లలో ఎక్కువసేపు వేచి ఉండకుండా త్వరితగతిన పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉద్యోగులు వేచి ఉండేందుకు టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు 227 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. ఎక్కడా,ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడంతో ఫెసిలిటేషన్ సెంటర్‌లో చేసిన ఏర్పాట్ల పట్ల ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేసారన్నారు. తన స్వస్థలం పల్నాడు జిల్లా అయినప్పటికీ తానూ ఇక్కడ తన ఓటు హక్కును వినియోగించుకున్నానని,డిఎస్పీ కూడా తన ఓటు హక్కును వినియోగించుకున్నారని అద్దయ్య చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ వద్ద జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## టిడిపి జనసేన నుండి వైసీపీలో చేరిక



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఎన్నికలు సమీపంచే కొద్దీ తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు వైస్సార్. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు శ్రీరామ్ నగర్ క్యాంప్ కార్యాలయంకు చేరుతు న్నారు. ఆదివారం వైస్సార్. కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ఉపాధ్యక్షులు మునిశెట్టి సాయి కుమార్ ఆధ్వర్యంలో శనివారపుపేట, తంగెళ్లమూడికి చెందిన టీ.డి.పి. జనసేన పార్టీలకు చెందిన 100 మంది యువకులు మాజీ ఉపముఖ్య మంత్రి సమక్షంలో వైస్సార్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే 29 డివిజన్ కార్పొరేటర్ ఉచ్చులా సుజితసన్ని, యలమర్తి సతీష్, పెద్ది రవణమ్మ ఆధ్వర్యంలో 100 మంది టీ.డి.పి. నుండి వైస్సార్. కాంగ్రెస్ పార్టీ లో ఆళ్ల నాని సమక్షంలో చేరారు. పార్టీలో చేరినవారిని ఖండువాలు కప్పి ఆళ్ల నాని సాధారంగా ఆహ్వానించి, ఎన్నికల్లో భారీ మెజారిటీ వచ్చేలా పనిచెయ్యాలని చేరిన వారిని ఆళ్ల నాని కోరారు.

## జగనన్నకు అండగా భారీ మెజారిటీతో గెలిపించాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కుట్రలను కుయక్తులను తిప్పి కొట్టి రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, వైస్సార్. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని పిలుపునిచ్చారు. ఆదివారం శ్రీరామ్ నగర్ క్యాంప్ కార్యాలయంలో 41వ డివిజన్ కార్పొరేటర్ ఈదుపల్లి కళ్యాణి దేవి పవన్ కుమార్, పసుపులేటి శేషు, ఎండీ . మొహిద్దీన్ ఆధ్వర్యంలో 100 మంది తెలుగుదేశంజనసేన పార్టీలను వీడి వైస్సార్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరినవారికి ఆళ్ల నాని పార్టీ ఖండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆళ్ల నాని మాట్లాడుతూ టీ.డి.పి.కూటమి మోసపూరితా మాటలను, వారి ప్రలోభాలకు గురి కాకుండా జగనన్న కు అండగా భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమం లో కోఫ్షన్ మెంబర్ ఎస్. ఎమ్. ఆర్. పెదబాబు, ఏ. ఎమ్. సి. చైర్మన్ నెరుసు చిరంజీవి, మాజీ చైర్మన్ మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్లు గుడిదేశీ శ్రీనివాస్, ఎన్. సుధీర్ బాబు, జాన్ గురునాధ్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దొంగలను తరిమికొడదాం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి ప్రచారం జోరు పెంచారు. రాష్ట్రం లో దొంగలు పడి ఐదేళ్లుగా ప్రజలను, రాష్ట్రంలో సంపదను దోచుకుంటున్నారని వారిని తరిమి కొట్టాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని 32, 9, 8 వార్డుల్లో కూటమి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో ప్రజలను, రాష్ట్రంలోని గనులన్నింటిని దోచేస్తుంటే నియోజకవర్గంలో కొట్టు సత్యనారాయణ అడుగడుగునా దోచేసి ప్రజలను హింసించారన్నారు. అయినా ప్రజలను ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ వచ్చేది కూటమి ప్రభుత్వమేనని తాము ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటామని రాక్షస పాలన తరిమికొట్టేందుకు అంతా బయటికి రావాలని పిలుపునిచ్చారు. నియోజవర్గంలో తనకు ఐదో నెంబర్ గ్లాస్ గుర్తుపై, ఎంపీ అభ్యర్థి శ్రీనివాస వర్మకు కమలం గుర్తుపై ఓటు వేసి వైసిపి పాలనకు చరమ గీతం పాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ప్రతి ఒక్కరికి సహాయం అందించే సంస్థ అంజుమన్

### - నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు పెదబాబు



**ఏలూరు,మేజర్ న్యూస్:** సహాయం కోరి వచ్చే ప్రతి ఒక్కరికి సహాయం అందించే సంస్థ అంజుమన్ సంస్థ అని ఏలూరు నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు అన్నారు. పేద ముస్లింలు,ఇతర అన్ని వర్గాల పేద ప్రజల పిల్లలకు అంజుమన్ సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం నిర్వహించే సున్తీ కార్యక్రమం స్థానిక అంజుమన్ హాల్లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఎమ్ ఆర్ పెదబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ముస్లిం ప్రజలకు సహాయం చేయడం కోసం ఏర్పడిన సంస్థ అంజుమన్ అన్నారు. ఉభయగోదావరి జిల్లాలకు సంబంధించిన పేద ముస్లిం పిల్లలకు ఈ సంవత్సరం సుమారు 350 మంది వరకు సున్తీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.గత 12 సంవత్సరాలుగా అంజుమన్ సంస్థ ద్వారా పేద ముస్లింలకు విద్యా, వైద్యం, వివాహం,మట్టి ఖర్చులకు ఎందరికో సహాయం అందించారన్నారు. అంజుమన్ కమిటీ ప్రెసిడెంట్ సులేమాన్,సెక్రటరీ,సభ్యులుఅందరూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ మంచి నిర్ణయాలు తీసుకోవడం వల్ల వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలన్నీ విజయవంతంగా చేయగలుగుతున్నారు అన్నారు. ప్రెసిడెంట్ సులేమాన్ మాట్లాడుతూ కొత్త కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ సంవత్సరం కర్బల మైదానంలో రంజాన్ పండుగ కార్యక్రమాలు,ఈ రోజు నిర్వహిస్తున్న సున్తీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీజాని, ఇగ్బాల్, వలి,అస్లాం, జహుల్,సిరాజ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# 1,088 మంది హెూం ఓటింగ్ వినియోగం

### - జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్ న్యూస్:** మే 3 నుండి 3 రోజులు పాటు నిర్వహించిన హెూం ఓటింగ్‌లో వయోవృద్ధులు, దివ్యాంగులు 1,088 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 85 సంవత్సరాలు పైబడి ఉన్న వయోవృద్ధులు,40 శాతం పైబడి వికలత్వం ఉన్న దివ్యాంగులు మొత్తం 1,118 మంది హెూమ్ ఓటింగ్ కు అర్హులు కాగా హెూమ్ ఓటింగ్ గడువు తేదీకి 1,088 మంది ఓటును వినియోగించుకోవడం జరిగిందన్నారు, 30 మంది ఓటర్లు కొన్ని అనివార్య కారణాల వలన తమ ఓటు హక్కును వినియోగించుకుని యుండలేదని తెలిపారు. మే 6,7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ నియోజకవర్గాల వారికి ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ల నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. సర్వీస్ ఓటర్లుగా నమోదైన 888 మందికి పోస్టల్ బ్యాలెట్ ను వారికి పంపడం జరిగిందని,వారు ఓటింగ్ అనంతరం పోస్టల్ బ్యాలెట్‌ను తిరిగి పంపడం జరుగుతుందని ఆ ప్రకటనలో కలెక్టర్ తెలిపారు.

# ప్రజలను మభ్యపెట్టడమే చంద్రబాబు నైజం



**పెనుగొండ, మేజర్ న్యూస్:**ప్రజలను మభ్యపెట్టడమే రాజకీయంగా చంద్రబాబు చేస్తారని, ఎన్నికల అనంతరం వారిని మోసం చేయడం ఆనవాయితీగా మారిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ ఆచంట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. ఎన్నికల శంఖారావంలో భాగంగా ఆదివారం సిద్ధాంతంలో ఇంటింటా ప్రచారం నిర్వహించి నర్సాపురం పార్లమెంటు వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలతో పాటు అసెంబ్లీకి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ఆది నుంచి ఇచ్చిన మాటను నిలుపుకోడన్నారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఏనాడూ ప్రజలకు అండగా లేరన్నారు. ప్రతీ హామీని తుంగలోల తొక్కి ప్రజలను ఏదోవిధంగా మభ్యపెట్టడం అలవాటుగా మార్చుకొన్నారన్నారు. 2014లో రైతు రుణబాఫీ, డ్వాక్రా రుణమాఫీ అని మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాకా మ్యానిఫెస్టోనే మాయం చేసిన ఘనుడన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం సూచనలతో చేసిన చట్టంపైనా ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. చివరకు ఎన్నికల కమీషన్‌తో చివాట్లు తిన్నారన్నారు. అయినా, బుద్ధి మార్చుకోవడం లేదన్నారు. ప్రజలు చంద్రబాబు కుయుక్తులకు బలికాకుండా సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పుతీనీడి వెంకటేశ్వరరావు(పెద్ద), జడ్పీటీసీ పోడూరి గోవర్ధన రామయ్య, ఎంపీటీసీలు చిన్నం ఏడుకొండలు, గుత్తుల సత్యవతి రాముడు, సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి, మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను, కాసాని శ్రీను, జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబూరావు, గ్రామ అధ్యక్షుడు జుత్తిగ దామోదర్, కుడిపూడి సూరిపండు, పెచ్చెట్టి జేమ్స్, మండల కో ఆప్షన్ సభ్యురాలు రిజ్వాన షరీఫ్కుడిపూడి రామకృష్ణ, గాజుల బులి పుల్లారావు, నక్కా కృష్ణ, రాజమహేంద్ర వరపు మోహనరావు, సామ్యేలు, డేవిడ్ , శీలం ఏడుకొండలు, మేడపాటి వీర్రెడ్డి, కుడిపూడి సుబ్రహ్మణ్యం, కుడిపూడి సత్యనారాయణలు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో వస్తున్నారు..ముదునూరి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్ :**మోసపు హామీలతో,అబద్ధపు వాగ్దానాలతో 6 గురు కలిసి వస్తున్నారు.అంతా జాగ్రత్తగా ఉండండి.అభివృద్ధిని చూసి ఓట్లు వేయండి అని వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు ప్రజలకు వివరించారు. ఆదివారంమొగల్తూరు మండలం గుంట పల్లవ పాలెం, గరువు పల్లెపాలెంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనిచేసి ఓటు అడుగుతున్నాము . ఆశీర్వదించండి..అండగా ఉండండి.మరింత అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా నరసాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం. మరింత అభివృద్ధి కోసం మరొకసారి అవకాశం ఇవ్వండి అంటూ ప్రజలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వాన్ని సాగనంపండి

### పొత్తూరి, నాయుడు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అరాచకం సృష్టించి, అభివృద్ధిని మర్చిపోయిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారంమండలంలోని గొంది గ్రామంలో ఉమ్మడి అభ్యర్థులు బొమ్మిడి నాయకర్, శ్రీనివాస వర్మలను గెలిపించాలని కోరుతూఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో అరాచకాలు, నిరుద్యోగం పెరిగిపోయాయనిమర్శించారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఎక్కువ అయ్యాయన్నారు. చదువుకున్నవారికిఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యవసర వస్తువులపై పెద్ద మొత్తంలో పనులు వేసి సామాన్యుడు బతకలేని పరిస్థితికి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలంతా గమనించి ఈ ప్రభుత్వాన్ని సాగనంపి ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో య ర్రం శెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్‌తో కన్స్యూమర్స్ రైట్స్ అధ్యక్షులు కొడాలి భేటీ



**తాడేపల్లిగూడెం/ భీమవరం మేజర్ న్యూస్:** ఆసరా కన్స్యూమర్ రైట్స్ అసోసియేషన్ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు కొడాలి రమేష్ నరసాపురం పార్లమెంటు సభ్యుడు,ఉండి నియోజక వర్గటీడీపీఅభ్యర్థి రఘు రామకృష్ణ ంరాజును కలసి సన్మానించారు. ఈక్రమంలో వినియో గదారుల సమస్యల మీద త్రిబుల్ ఆర్ కు రమేష్ వివరించారు.నూతనప్రభుత్వంఏర్పాటుఅయిన తర్వాత సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేద్దాం అంటూ హామీ ఇచ్చారు.

## ఘనంగా డొక్కా సీతమ్మ 183 వ జయంతి వేడుకలు.





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** బాల గంగాధర సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, తాడేపల్లిగూడెం ఫౌండర్ యల్లపు విజయసారధి ఆధ్వర్యంలో ఆంధ్ర దేశంలో ఆమె పేరు విననివారు వుండరు. ఆమె నిరతాన్నదాత్రి. ప్రయాణ సౌకర్యాలు లేని ఆరోజుల్లో ఆ దారిన వెళ్ళే వారందరికి కడుపునిండా భోజనం పెట్టి పంపేవారు. బ్రిటీషువారు కూడా ఆమె చేసే సేవల గురించి విని ఆశ్చర్యపోయారు. అటువంటి మహోన్నత వ్యక్తిత్వం గల డొక్కా సీతమ్మ 183 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ ఎస్ ఎస్ ఆంధ్ర సహాప్రాంత సంఘ చాలక్ సుంకవల్లి రామకృష్ణ, సామాజిక కార్యకర్త బాపయ్య శర్మ, తాడేపల్లిగూడెం శంకరమఠం నిర్వాహకులు వేమూరి రామమ్ విచ్చేసారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ సేవలను గుర్తుచేసుకొంటు,ఆమె స్ఫూర్తితో యల్లపు విజయసారధి నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బురిడీ సతీష్, కిషోర్ కుమార్, చేకూరి బంగార్రాజు, రామకృష్ణ, గురజాడ ఆనంద్, మానవతా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం సుమారు 500 మందికి దద్దోజనం వితరణ చేశారు.

సూర్య
పశ్చిమ గోదావరి
సోమవారం
6 మే 2024


# కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ



**కైకలూరు, మేజర్ న్యూస్,** ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం రావాలంటే ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కైకలూరు మండలం సీతనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గడపగడపకు తిరిగి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థి బొడ్డు నోబుల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంటి స్థలం లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయిస్తామని అలాగే డ్రైనేజీ, త్రాగునీరు, సిసి రోడ్లు కేటాయిస్తామన్నారు. పేదవాడు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అభిమానులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఈనెల 10వ తేదీ నుంచి శ్రీవారి సేవ రుసుములు పెంపు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** శ్రీవారి ఆలయంలో జరిగే నిత్య సేవలో ముఖ్యమైన మూడు రకాల సేవలు పెంచినట్లు ఒక ప్రకటనలో ఆలయ వేంద్ర త్రినాథరావు తెలిపారు. ప్రస్తుతం 200 రూపాయలు ఉన్న సుప్రభాత సేవ టికెట్లు 300 లకు, అష్టోత్తర శతనామార్చన టికెట్లు 300 నుంచి 500 కు, దీపారాధన సేవ టికెట్ పది రూపాయల నుంచి 20 రూపాయలకు, పెంచినట్లు తెలిపారు. పెరిగిన ధరలు ఈనెల 10వ తేదీ నుంచి అమలులోకి వస్తాయని భక్తులు, స్థానికులు గమనించాలని ఈవో కోరారు.

# తక్కువ లీజుకి చేపల చెరువులు





**- అధికారం అడ్డు పెట్టుకొని ఎవరిని ఎదగనివ్వని ఎమ్మెల్యే**

**- కూటమి అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ధ్వజం**

**కైకలూరు,మేజర్ న్యూస్:** ఆచవరం గ్రామ వైసీపీ పార్టీ అధ్యక్షులు కట్ట లక్ష్మయ్య మరి కొంతమంది నాయకులు ఆ పార్టీ వీడి ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ కామినేని శ్రీనివాస్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కైకలూరు మండలం వింజనం మాచవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతు రాబోయే ఎన్నికల్లో శాసనసభ్యులుగా మీ బిడ్డ కామినేని శ్రీనివాస్ అనే నాకు కమలం గుర్తుకు, పార్లమెంట్ సభ్యులుగా పుట్టా మహేష్ యాదవ్‌కి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని, ఈ ఆర్థిక నేరస్తుడు జగన్ పూర్తిగా గంజాయి రాష్ట్రంగా మార్చారు అని విమర్శించారు. ఇక మన నియోజకవర్గం పరిస్థితి దౌర్భాగ్యం మాములుగా లేదు, గెలవడానికి సహకారం అందించి గెలుపు కృషి చేసిన ప్రతి ఒక్కరిని తొక్కుకుంటూ, తను తన కుమారులు మాత్రమే బాగుపడాలి అని తాపత్రయం పడే శాసనసభ్యులు, పార్టీలో ఎవరు అయినా ఎదిగితే వాళ్ళని వాళ్ళ సామజిక వర్గం వాళ్ళతోనే బూతులు తిట్టిస్తాడు, లేదా వారి పైన అసత్య ఆరోపణలు చేస్తాడు, వినకపోతే వీరి కుమారుడు వినయ్ రంగంలోకి దిగి బెదిరిస్తాడు తెలిపారు. అధికారం ఆడం పెట్టుకొని చేపల చెరువులు రైతుల నుంచి తక్కువ రెట్లకు లీజుకి తీసుకుంటారు.పవన్ కళ్యాణ్ సరథ్యంలో ప్రధానిమంత్రి మోడీ, రాష్టంలో చంద్రబాబు నాయకత్వంలో మీ అందరికి మంచి రోజులు వస్తాయి అని అన్నారు

## మార్క్స్ సిద్ధాంతం యావత్ ప్రపంచ పీడిత వర్గానికి మార్గదర్శం



**ఏలూరు,మేజర్ న్యూస్:** కార్ల్ మార్క్స్ పెట్టుబడిదారీ సమాజానికి వ్యతిరేకంగా, పీడిత వర్గానికి అండగా రూపొందించిన సిద్ధాంతం యావత్ ప్రపంచానికే మార్గదర్శకమని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. స్థానిక పవర్ పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయంలో నేడు మార్క్స్ 206 జయంతి కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలిత మార్క్స్ చిత్రపటానికి రవి పూలమాలవేసి నివాళులర్పించగా మిగిలిన సభ్యులు పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ మార్క్సిస్ట్ మహోపాధ్యాయుడు, పీడిత ప్రజల ఉద్యమ నిర్మాత కార్ల్ మార్క్స్ 206వ జయంతి కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.జగన్నాధ రావు, కోటేశ్వరరావు,ఇస్సాకు,ఎస్.ఎన్.రమేష్,వివిఎన్ ప్రసాద్,కట్టా సత్యనారాయణ,శారద, ఎం.సత్యం తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న జ్యోతి సురేఖ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల చిన్న వెంకటేశ్వర స్వామి వారిని డిప్యూటీ కలెక్టర్ అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి సురేఖ ఆదివారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. ముందుగా స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ సిబ్బంది శ్రీవారి జ్ఞాపికను ప్రసాదాలను అందించారు.

## ఏలూరు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కావూరి లావణ్య ఎన్నికల ప్రచారం



**నూజివీడు,మేజర్ న్యూస్:** ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య నూజివీడులో నిర్వహించిన 2వ రోజు ఎన్నికల ప్రచారం కొత్తూరు,కొన్నెగుంట,రావిచర్ల, ఈదులగూడెం,చొబ్బరివెట్ట, వడమను, శోభనాపురం, ఈదర, ఎనమదల, ట్రిపుల్ ఐటీ, కొత్త గాంధీ బొమ్మ సెంటర్,కొత్త గాంధీ బొమ్మ సెంటర్, రామన్నగూడెం, వట్టిగూడిపాడు, పొలసానిపల్లి, గొల్లపల్లి, మీర్జాపురం, మర్రిబంధం మీదుగా ముగిసింది. ఈ ప్రచార కార్యక్రమంలో నూజివీడు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మరీదు కృష్ణ వారి అనుచరులు,అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సీపీఎం నాయకులు,కార్యకర్తలతో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి సతీష్ రాయల,కాంగ్రెస్ పార్టీ ఏలూరు నాయకులుకార్యకర్తలు పాల్గొని టపాసులు కాల్చారు.

## పలు చర్చిలలో ఆళ్ల నాని ప్రార్థనలు





**ఏలూరు,మేజర్ న్యూస్:** మాజీ ఉప ముఖ్యమంత్రి, వైస్సార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని ఏలూరు నగరంలో పలు చర్చిలు సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. శాంతినగర్, మన్నా చర్చి, పోలీస్ లైన్ లోథరన్ చర్చి, జంగారెడ్డిగూడెం రోడ్ లో ఫినియల్ చర్చి లలో ప్రార్ధన లలో పాల్గొన్నారు. అనంతరం ఆళ్ల నాని విజయం సాధించాలని, భిషప్, రెవరెండ్ ఎలీషారాజు, ఫాస్టర్ జ్యోతిరాజు ప్రత్యేక ప్రార్ధనలు చేసి, రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్ మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం ఏర్పడాలని, ఆళ్ల నానిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ ఎస్. ఎమ్. ఆర్.పెదబాబు,రాష్ట్ర ఎస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్ బాబు,రాష్ట్ర కార్యదర్శి మున్నుల జాన్ గురునాధ్, ఏ.ఎమ్.సి. చైర్మన్ నెరుసు చిరంజీవులు పాల్గొన్నారు.

# కూటమి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపే లక్ష్యం

**- నమూనా బ్యాలెట్ యూనిట్‌తో ఓటర్లుకు అవగాహన**



**కుక్కునూరు,మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలో గల అన్ని వార్డ్‌లకు ప్రచారం చేస్తూ కూటమి అభ్యర్థులు గెలుపు కాంక్షిస్తూ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ములిసెట్టి నాగు ఆధ్వర్యంలో భారీ జన సందోహంతో తెలుగు దేశం,జనసేన,బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు కలసి ప్రచారం చేశారు. ముందుగా ఆ పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి జరగాలన్న , పోలవరం నిర్వాసితులకు న్యాయం జరగాలన్న,కుక్కునూరు లో పూర్తిగా పాడైన రహదారి కొత్త రహదారి నిర్మించాలి అంటే,అలానే మన గోదావరి ప్రాంతంలో ఇసుక ఉండి ఇసుక దొరకకుండా కనీస మౌలిక సదుపాయాలు నోచుకోని దౌర్భాగ్య పరిస్థితిలో మనం న్నామని అందుకే చంద్రబాబు పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ నాయకత్వంలో బలపడి కూటమి అభ్యర్థులైన ఏలూరు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్,సైకిల్ గుర్తు,పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు,గాజు గ్లాస్ కు మీ అమూల్యమైన ఓటు వేసే భారీ అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అనంతరం మిత్ర పక్ష పార్టీ శ్రేణుల కార్యకర్తల డప్పు వాయిద్యాల మధ్య ఉత్సాహంగా ప్రతి వీధి వీధి తిరుగుతూ ఇంటింటికి ప్రచారం చేస్తూ మేనిఫెస్టో కరపత్రాలు పంచి మేనిఫెస్టోలో ముఖ్యమైన అంశాలను ఓటర్లకు వివరించారు.

# సాఫీగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

**- 1705 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ను విజయవంతంగా సాగిందని ఏలూరు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి తెలిపారు. శనివారం ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 943 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా అందులో ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 780 మంది, ఇతర అసెంబ్లీ నియోజకవర్గలకు సంబందించి ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. ఆదివారం సాయంత్రం 5.00 గంటల వరకు 762 మంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోగా వారి 595 మంది ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వారు కాగా ఇతర నియోజకవర్గాలకు సంబంధించిన వారు ఉన్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా 8 కౌంటర్లు ఏర్పాటు చేశామని వాటిలో ఏలూరు నియోజకవర్గానికి 5, జిల్లాలోని మిగిలిన 6 నియోజకవర్గాలకు 1, ఇతర జిల్లాలకు సంబంధించి 2 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ప్రతి డెస్క్ కు 6 గురు సిబ్బందిని నియమించి ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు సహకారం అందించడం జరిగిందన్నారు.

## జగనన్న ముఖ్యమంత్రి చేయడానికి మరోసారి మేమంతా సిద్ధం



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** సోమరాజు ఇలింద్ర పర్రు గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం లో నరసాపురం వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి గూడూరు ఉమా బాల ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు తనయుడు నరేష్ రాజు కు ఎంపీపీ వాసు రెడ్డి సతీమణి కర్రి రాధా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ఘన స్వాగతం పలికారు, జగనన్న ముఖ్యమంత్రి చేయడానికి మరోసారి మేమంతా సిద్ధం అంటూ గ్రామస్తులు ఆమె వెంట ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు, వారి వెంట ఎంపీపీ కర్రీ వెంకటనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ వనుము సూర్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గ్రామ సొసైటీ అధ్యక్షుడు కొవ్వూరి సూర్య భాస్కర్ రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షులు కర్రీ శంకర్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ గొలుగూరి నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ గంటా శ్రీనివాస్ పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి సూచించారు. స్థానిక సర్ సి.ఆర్ ఆర్ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఆదివారం జాయింట్ కలెక్టర్ తపాలా బ్యాలెట్ వినియోగించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.

# నేడు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల సమక్షంలో ఈవీఎం కమిషనింగ్



**ఏలూరు/దెందులూరు/పెదపాడు,మేజర్ న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎం కమిషనింగ్ ఈ నెల 6వ తేదీ సోమవారం ఉదయం 8 గంటల నుండి ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల సమక్షంలో నిర్వహించబడుతుందని దెందులూరు ఆర్వో, జాయింట్ కలెక్టర్ బి లావణ్య తెలిపారు. దెందులూరు నియోజకవర్గంలో ఈ నెల 3 ,4 తేదీల్లో 92 మంది హెూం ఓటింగ్ వినియోగించుకున్నారన్నారు. వట్లూరు సిఆర్ఆర్ మహిళా కళాశాలలో ఈ నెల 4 ,5 తేదీల్లో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో తొలి రోజు 251 మంది ప్రిసైడింగ్ అధికారులు,ఆదివారం నాడు 245 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనగా వీరికి ఎన్నికల నిర్వహణతో పాటు ఈవీఎం పని చేయు విధానం గురించి అవగాహన కల్పించామన్నారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబంధించి ఈనెల 4,5 తేదీల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్లో 2,056 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారనీ తెలిపారు.

## మన్నా చర్చ్‌లో వైసిపి ఎంపి అభ్యర్థి సునీల్ ప్రార్థనలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారు విజయం సాధించాలని రెవరెండ్ బిషప్ ఎలీషా రాజు,పాస్టర్ జ్యోతి రాజు వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు ఆశీర్వదించారు.

## వైసిపి అభ్యర్థులను గెలిపించాలి



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ టౌన్ లో 77 బూత్‌కి సంబంధించి మండల వైఎస్ఆర్సిపి యువజన సంఘ నాయకులు కన్నం సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి సునీల్ యాదవ్‌కి, పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలక్ష్మికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి మరల సీఎం జగన్మోహన్ రెడ్డి రావాలని. ఈ కార్యక్రమంలో భువత్తుల నాగరాజు,తాత సాయి,షేక్ దుర్గావళి,రాతపల్లి సత్తిబాబు వైఎస్ఆర్సిపి అభిమానులు పాల్గొన్నారు.

# అందరి సంక్షేమం ప్రథమ లక్ష్యం

**- కొలుసు పార్థసారథి**



**నూజివీడు, మేజర్ న్యూస్:** సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ఆదివారం నాడు వివిధ సంఘాల నాయకులు అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక ఆర్సిఎం హాలులో శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలుసు పార్థసారథి మాట్లాడుతూ శాలివాహన సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుని చెప్పారు. అనంతరం నూజివీడు పురపాలక సంఘం పరిధిలోని పలు వార్డులలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రగతికి చిహ్నమైన సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు వంగాయగూడెం పరిధిలో విద్యుత్ నిలిపివేత

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మండలం 33 కెవి వంగాయగూడెం కెవి ఏలూరు ఫీడర్ ట్రీ కట్టింగ్,లైన్ల మరమత్తులు నిమిత్తము సోమవారం ఉదయం 7.00 ల నుండి మధ్యాహ్నం 12-00 ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును అందువల్ల పవర్ పేట సెక్షన్ 33/11 కెవి ఏలూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11 కెవి వెంకన్న ట్యాంక్ ,11 కెవి పవర్ పేట,11 కెవి రామకృష్ణపురం,11 కెవి పోణంగి,11 కెవి గ్రీన్ సిటీ ఫీడర్స్ పరిదిలో గల పడమర వీధి,పాత బస్టాండ్,వసంత మహల్,రామకృష్ణ పురం,గ్రీన్ సిటీ,హనుమాన్ నగర్,గొల్లయ గూడెం,గులాబి తోట,నెహ్రూ కాలనీ,కొబ్బరి తోట,వంగాయ గూడెం పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జెపిబి నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు.